---

మదిని నిన్ను నెర నమ్మి కొలుతునే మాతా దయ గను ధనలక్ష్మి
ఇదే చోటున ఘుడేరావుగా సదా నిలువవే ధనలక్ష్మి ॥ మదిని నిన్ను ॥

విరోధులైనా దిహితులజేతు ఊరించగనీవు ఓ తల్లీ
తండ్రీ కొడుకులకు తంటా పెట్టు నువ్వు తలలు తెంతువే మా తల్లీ

తెలుపు నలుపు అరయందులనెపుడూ తీయక నిండవె ఓ తల్లీ
తెలుపున మూడు నలుపున నాలుగు లాక్షలుంచవే మా తల్లీ

నిన్ను దాచినా నెమ్మది లేదు కంటికి రాదు కునుకైనా
దొంగలు దొరలు జుత్తులు ద్రోహులు అందరి కన్ను నీ పైనా

డబ్బులు లేక వివేకవంతుడు డబ్బుకు సైతం కొరగాడే
దబ్బో జబ్బో ఎన్నున్నా సరే డబ్బులు ఉంటే గొప్పోడే ॥ మదిని నిన్ను ॥

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy